మీ గళం.. మా కలం...

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :295 ఎడిటర్: గొడిశాల సోమయ్య బుధవారం 26-03-2025 పేజీలు :8 వెల : 3 రూ

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066



## ఆ నలుగురు ఎవరు?

ఎప్పుడెప్పుడా అని ఆశావహులు ఎదురుచూస్తోన్న తెలంగాణ కేబినెట్ విస్తరణకు ముహూర్తం దగ్గరపడింది. ఉగాది కానుకగా తెలంగాణ మంత్రి వర్గ విస్తరణకు కాంగ్రెస్ హైకమాండ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. నాలుగు మంత్రి పదవులు, డిప్యూటీ స్పీకర్, చీఫ్ విప్ పదవుల భర్తీకి ఆమోద ముద్ర పడింది. ఐతే కేబినెట్‌లో రెండు బెర్త్‌లను పెండింగ్‌లో పెట్టాలని నిర్ణయించినట్టు తెలుస్తోంది. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్, కేసీ వేణుగోపాల్ ఆధ్వర్యంలో తెలంగాణ సీఎం, కాంగ్రెస్ కీలక నేతలతో ఢిల్లీలో సోమవారం సుదీర్ఘ సమావేశం జరిగింది. సీఎం రేవంత్ రెడ్డి, తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, మంత్రులు భట్టి విక్రమార్క, ఉత్తమ్‌కుమార్, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్.. అధిష్టానంతో భేటీ అయ్యారు. తెలంగాణలో ప్రభుత్వ పథకాల అమలు తీరును వివరించారు. పార్టీ బలోపేతంపై కూడా సుదీర్ఘంగా చర్చించారు. అన్ని విషయాలతో పాటు కేబినెట్ విస్తరణపై కూడా చర్చ జరిగిందని మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు.

మార్పు నినాదంతో కాంగ్రెస్ అధికార పగ్గాలు చేపట్టి ఏడాదిన్నరయింది. అదిగో ఇదిగో అంటూ కేబినెట్ విస్తరణ ఆశవహులను ఊరిస్తూనే ఉంది. ప్రస్తుతం సీఎం సహా 12 మంత్రులు వున్నారు. లెక్క ప్రకారం కేబినెట్‌లో మరో ఆరుగురికి చోటు వుంటుంది. రెండు పెండింగ్‌లో పెట్టాలనే నిర్ణయం జరిగినట్టు చర్చజరుగుతోంది.ఆ లెక్కన మంత్రి పదవి దక్కనున్న ఆ నలుగురు ఎవరన్నది ఆసక్తికరంగా మారిందిప్పుడు. సామాజిక సమీకరణాల ప్రకారం ఎస్టీ లంబాడకోటాలో తనకు మంత్రి పదవి ఇవ్వాలని దేవరకొండ ఎమ్మెల్యే బాలూనాయక్ తన ఆవాజ్ విన్పించడం సహా సీనియర్ నేత జానారెడ్డి అండదండలతో గట్టిగా ప్రయత్నాలు చేశారనేది టాక్..అల్రెడీ నల్లగొండ జిల్లా నుంచి కేబినెట్‌లో రెడ్డి సామాజిక వర్గం నుంచి ఇద్దరు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఫిర్‌బీ తనకు చాన్స్ పక్కా అనే ధీమాతో ఉన్నారు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. మరోవైపు వివేక్ వెంకటస్వామి, పెద్దల సభ నుంచి అద్దంకి దయాకర్, విజయశాంతికి అవకాశం వుండొచ్చనే ప్రచారం తెరపైకి రానే వచ్చింది. ప్రొఫెసర్ కోదండరామ్ పేరు కూడా పరిశీలనలో ఉందనే ప్రచారం జరిగింది. ఇక మంత్రి పదవి లేకపోవడం వల్లే రంగారెడ్డి జిల్లాకు అన్యాయం జరుగుతుందంటూ తనకు కేబినెట్‌లో చోటివ్వాలని చెప్పకనే చెప్పారు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి .తనకు చాన్స్ ఇవ్వకపోతే రాజీనామా చేస్తానంటూ అలకాస్త్రం కూడా ప్రయోగించారు.. ఇక మైనార్టీ కోటా నుంచి కూడా కాంపిటేషన్ ఎక్కువగానే ఉంది

## పెట్టుబడులే లక్ష్యంగా..

### జపాన్‌లో పర్యటించనున్న సీఎం రేవంత్ రెడ్డి..



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి త్వరలో జపాన్ పర్యటనకు వెళ్లనున్నారు. అందుకు సంబంధించిన షెడ్యూల్‌ను అధికారులు ఖరారు చేశారు. దాదాపు ఎనిమిది రోజులపాటు జపాన్ పర్యటనలో ఉంటారు సీఎం రేవంత్ రెడ్డి. జపాన్ లోని కొత్త సాంకేతిక పరిజ్ఞానం, ఏఐ ఆధారితన అభివృద్ధితో పాటు తెలంగాణకు పెట్టుబడులను తీసుకొచ్చే లక్ష్యంతో ఆయన ఈ పర్యటనకు వెళున్నారు. తెలంగాణలో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసిన సందర్భంగా జపాన్ సాంకేతిక అభివృద్ధిని అధ్యయనం చేయడంతోపాటు స్కిల్ యూనివర్సిటీ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాల్సిందిగా వారిని కోరే ఛాన్స్ ఉంది. ఒసాకాలో జరిగే ఇండస్ట్రియల్ ఎక్స్ పోలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొంటారు. రాష్ట్రంలోని అనుకూల పరిస్థితులపై జపాన్ కంపెనీలకు వివరించి రాష్ట్రంలో పెట్టుబడులకు ఆహ్వానించే అవకాశం ఉంది. ఈ పర్యటనలో సీఎం రేవంత్ రెడ్డితోపాటు మంత్రి శ్రీధర్ బాబు, అధికారులు కూడా జపాన్ వెళ్లనున్నారు. గతంలో ముఖ్యమంత్రి అమెరికా పర్యటన విజయవంతమైంది. తెలంగాణలో పెట్టుబడులకు వివిధ రంగాల్లో ప్రపంచంలో పేరొందిన భారీ కంపెనీలు ముందుకు వచ్చాయి. ఈసారి పర్యటనలో జపాన్ సంస్థల పెట్టుబడులతో రాష్ట్రంలో ఆర్థిక అభివృద్ధి పెరగడంతోపాటు రాష్ట్రంలోని యువతకు ఉపాధి అవకాశాలు కూడా మెరుగుపడే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి. ఏప్రిల్ 15 నుంచి 23 వరకు జపాన్‌లో పర్యటించనున్నట్లు తెలుస్తోంది. అయితే ఏప్రిల్ 15 లోపు డీ లిమిటేషన్‌పై హైదరాబాద్‌లో రెండో మీటింగ్ నిర్వహించే యోచనలో ఉన్నారు. ఈ సమావేశం ముగిసిన వెంటనే ఆయన ఢిల్లీ బయల్దేరి అక్కడి నుంచి జపాన్ పర్యటనకు వెళ్తారని అధికార వర్గాలు తెలిపారు.

## డేవిడ్ వార్నర్‌కు రాజేంద్రప్రసాద్ క్షమాపణలు

హైదరాబాద్, మార్చి 25: క్రికెటర్ డేవిడ్ వార్నర్‌కు సినీనటుడు రాజేంద్రప్రసాద్ క్షమాపణలు చెప్పారు. డేవిడ్ వార్నర్‌పై తాను చేసిన వ్యాఖ్యలు ఉద్దేశపూర్వకంగా చేసినవి కాదన్నారు. రాబిన్‌హుడ్ ప్రీరిలీజ్ ఈవెంట్‌లో వార్నర్‌పై రాజేంద్రప్రసాద్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారాన్ని రేపాయి. దీనిపై రాజేంద్రప్రసాద్ వివరణ ఇచ్చారు. వార్నర్‌పై ఉద్దేశపూర్వకంగా మాట్లాడలేదని అందుకు వార్నర్‌కు క్షమాపణలు చెబుతున్నట్లు తెలిపారు. ఈ మేరకు రాజేంద్రప్రసాద్ ఓ వీడియోను విడుదల చేశారు. అయితే రాబిన్‌హుడ్

2లో

## అసెంబ్లీ అంటే అదీ..

### మల్లారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు



హైదరాబాద్, మార్చి 25: మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి ఏది మాట్లాడినా సంచలనమే. ఏం చేసినా ఆసక్తికరమే. ఆయన మీడియా ముందుకు వచ్చారంటే చాలు ఏదో విషయంపై మాట్లాడుతూ నవ్వులు పూయిస్తుంటారు. ఇప్పుడు తాజాగా మల్లారెడ్డి అసెంబ్లీ ప్రాంగణంలో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో.. అప్పటి అసెంబ్లీ సమావేశాలు.. ఇప్పుడు జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల మధ్య వ్యత్యాసాలను చెప్పుకొచ్చారు. గతంలో అసెంబ్లీని ప్రజలు ఆసక్తిగా చూసేవారని అన్నారు. ఇప్పుడు

## తెలంగాణ రైతులకు మోడీ సర్కార్ గుడ్‌న్యూస్



తెలంగాణ రాష్ట్ర రైతులకు మోడీ సర్కార్ గుడ్‌న్యూస్ తెలిపింది. రబీ సీజన్‌లో రైతులకు ఎరువుల కొరత లేకుండా హామీ ఇస్తుందని కేంద్రం బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి ప్రకటించారు. అయితే తెలంగాణకు ఇచ్చిన ఎరువుల గురించి వివరాలు తెలిపారు. రానున్న రోజులలో తెలంగాణ రైతులకు ఎరువు కొరత ఉండదని స్పష్టం చేశారు. 2024-25 రబీ సీజన్‌లో దేశవ్యాప్తంగా రైతులకు ఎరువుల కొరత లేకుండా చూసుకుంటుంటుందని అన్నారు. 2024-25 రబీ సీజన్ కోసం తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం ద్వారా మార్చి 24, 2025 నాటికి సరఫరా చేయబడిన ఎరువుల వివరాలు మంత్రి వెల్లడించారు. 2014లో అధికారంలోకి వచ్చినప్పటి నుండి నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎరువుల సబ్సిడీల కోసం రూ.12 లక్షల కోట్లకు పైగా ఖర్చు చేసింది. ఫలితంగా అంతర్జాతీయ మార్కెట్ ధరలతో సంబంధం లేకుండా దేశవ్యాప్తంగా రైతులకు ఎరువులు చాలా తక్కువ ధరలకు అందుబాటులో తీసుకువచ్చింది. గతంలో ఎరువులు పొందడానికి రైతులు పొడవైన క్యూలలో వేచి ఉండాల్సి వచ్చింది. అయితే నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకున్న అనేక చర్యల కారణంగా రైతులు ఇకపై అలాంటి ఇబ్బందులను ఎదుర్కోలేదు. అలాగే వారు సబ్సిడీ ధరలకు అవసరమైన మొత్తంలో ఎరువులను పొందగలుగుతున్నారు.


ఈ చర్యలలో వేప పూతతో కూడిన యూరియా సరఫరా, అనేక మూసివేసిన ఎరువుల ప్లాంట్ల పునరుద్ధరణ, కొత్త ప్లాంట్ల స్థాపన, ఆధునిక యంత్రాలతో ఉ

2లో

## ఆర్ఆర్‌బీ రైల్వే పరీక్షల తేదీలు వచ్చేశాయ్..

హైదరాబాద్, మార్చి 25: రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు తాజాగా పలు పరీక్షల తేదీలను వెల్లడించింది. ఈ మేరకు అధికారిక వెబ్‌సైట్‌లో షెడ్యూల్ విడుదల చేసింది. తాజా షెడ్యూల్ ప్రకారం పారా-మెడికల్ పరీక్ష (సీబీటీ) ఏప్రిల్ 28 నుంచి 30 వరకు జరగనున్నాయి. మొత్తం 3 రోజుల్లో ఆన్‌లైన్ విధానంలో ఈ పరీక్షలు జరగనున్నాయి. ఎగ్జాం సిటీ ఇంటిమేషన్ స్లిప్‌లు పరీక్షకు పది రోజుల ముందు విడుదల చేస్తారు. ఇక అడ్మిట్ కార్డులు పరీక్షకు నాలుగు రోజుల ముందు వెబ్‌సైట్‌లో అందుబాటులోకి తీసుకువస్తారు. కాగా భారత ప్రభుత్వం, రైల్వే మంత్రిత్వ శాఖ పరిధిలోని రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు%ౌ% దేశ వ్యాప్తంగా వివిధ కేటగిరీల్లో పారా-మెడికల్ ఖాళీల భర్తీకి సెంట్రలైజ్డ్ ఎంప్లాయిమెంట్ నోటీసు నంబర్ 04/2024 నోటిఫికేషన్‌ను గత ఏడాది జారీ చేసిన విషయం తెలిసింది. ఈ నోటిఫికేషన్ ద్వారా వివిధ రైల్వే రీజియన్లలో మొత్తం 1376 పారా మెడికల్ ఉద్యోగాలు భర్తీ కానున్నాయి.

## కేటీఆర్‌కు రాజాసింగ్ మాస్ వార్నింగ్



హైదరాబాద్, మార్చి 25: మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ వార్నింగ్ ఇచ్చారు. పోలీసు అధికారులపై చర్యలు తీసుకుంటామంటూ మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై స్పందించిన ఆయన.. పోలీసు శాఖతో పెట్టుకోవద్దని మాజీ మంత్రిని హెచ్చరించారు. గత ప్రభుత్వ హయాంలో అప్పటి మంత్రి కేటీఆర్ ఆదేశంతో ఎంపీగా ఉన్న రేవంత్ రెడ్డిని అరెస్ట్ చేశారన్నారు. ఏకంగా రేవంత్ రెడ్డి బెడ్‌రూమ్‌లోకి చొచ్చుకెళ్లి మరీ పోలీసులు ఆయనను అరెస్ట్ చేసి జైలుకు పంపారని గుర్తుచేశారు. అయితే ఇప్పుడు రేవంత్ రెడ్డి సీఎం అయిన తర్వాత కూడా.. ఆ సమయంలో తనను అరెస్ట్ చేసిన వారిని ఏమీ చేయలేదని తెలిపారు. కానీ 'మేము అధికారంలోకి వచ్చాక రిటైరైన పోలీసుల మీద కూడా చర్యలు తీసుకుంటాం'

2లో

# తెలంగాణ రైతులకు మోడీ సర్కార్ గుడ్‌న్యూస్

న్న ప్లాంట్లలో ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడం, జాతీయ ఎరువుల పర్యవేక్షణ వ్యవస్థను సృష్టించడం, అలాగే డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ (%ణదీ%) వ్యవస్థ ద్వారా ఎరువుల బ్లాక్-మార్కెటింగ్‌ను నిరోధించడం ఉన్నాయి. అలాంటి ఒక చొరవ %=ఖీజూ% (రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్) స్థాపన, దీనిని రూ. 6,338 కోట్ల పెట్టుబడితో ప్రారంభించారు. 2024-25 రబీ సీజన్ కోసం, అన్ని రాష్ట్రాలకు ఎరువులు సరఫరా చేసింది కేంద్రం. అలాగే వాటి అవసరాలను తీర్చడానికి వివిధ రాష్ట్రాలలో ఇప్పటికీ నిల్వలు అందుబాటులో ఉన్నాయి.ప్రతి పంట సీజన్ ముందు కేంద్ర ప్రభుత్వం సాధారణంగా ప్రతి రాష్ట్రంలోని రైతులకు తగినంత ఎరువులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటుంది. దీనిలో భాగంగా వ్యవసాయం, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ అన్ని రాష్ట్ర ప్రభుత్వాలతో సమన్వయం చేసుకుని, ప్రతి రాష్ట్రంలో వారి నెలవారీ అవసరాలకు అనుగుణంగా అవసరమైన ఎరువులు అందుబాటులో ఉండేలా చూసుకుంటుంది. రాష్ట్ర ప్రభుత్వాలు అందించిన డేటా ఆధారంగా.. కేంద్ర ఎరువుల శాఖ రాష్ట్రాలకు నెలవారీగా తగినంత ఎరువులు సరఫరా చేసింది. అలాగే వాటి లభ్యతను నిరంతరం పర్యవేక్షిస్తుంది. సబ్సిడీలతో అందించబడిన ప్రధాన ఎరువుల మొత్తం సరఫరాను "ఇంటిగ్రేటెడ్ ఫెర్టిలైజర్ మానిటరింగ్ సిస్టమ్ (%×ఖీమీ%)" అని పిలిచే ఆన్‌లైన్ ఆధారిత పర్యవేక్షణ వ్యవస్థ ద్వారా కఠినంగా నియంత్రిస్తుంది. దీని ద్వారా ఎలాంటి సమస్యలు తలెత్తకుండా నిరోధించవచ్చు. అదనంగా వ్యవసాయం, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ, ఎరువుల మంత్రిత్వ శాఖతో కలిసి తక్షణ చర్య తీసుకోవడానికి, అలాగే అవసరమైన ఎరువుల సకాలంలో సరఫరాను నిర్ధారించడానికి ప్రతి రాష్ట్రం నుండి వ్యవసాయ అధికారులతో ప్రతి వారం వీడియో కాన్ఫరెన్స్‌లను సైతం నిర్వహిస్తోంది కేంద్రం. రాష్ట్రాలకు ఎరువులు సరఫరా చేసిన తర్వాత, రైతుల అవసరాల ఆధారంగా జిల్లా, మండల స్థాయిలో వాటిని పంపిణీ చేయడం రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యత.

# కేటీఆర్‌కు రాజాసింగ్ మాస్ వార్నింగ్

అని ఇప్పుడు కేటీఆర్ అంటున్నారని.. పోలీసు శాఖతో పెట్టుకోవద్దు అంటూ మాజీ మంత్రికి ఎమ్మెల్యే మాస్ వార్నింగ్ ఇచ్చారు. ఎవరు అధికారంలో ఉంటే వాళ్లు చెప్పిన విధంగా పోలీసులు లీగల్‌గానే పనిచేస్తారని... ఆ విషయం మర్చిపోయారా కేటీఆర్ అని ప్రశ్నించారు. బీజేపీ కార్యకర్తలపై ఎన్నో కేసులు పెట్టి పోలీసులు జైలుకు పంపిస్తున్నారని... బీజేపీ కార్యకర్తలపై లాఠీచార్జ్‌కు చూశారన్నారు. తనపై పీడీ యాక్ట్ పెట్టి జైలుకు కూడా పంపించారని రాజా సింగ్ గుర్తుచేశారు. అయితే ఇందులో షాకింగ్ విషయం ఏంటంటే.. తనపై పీడీ యాక్ట్ పెట్టి జైలుకు పంపించే సమయంలో సొంత పార్టీ నేతలు, కొంతమంది బీజేపీ అధికారులు.. పోలీసులకు మద్దతుగా నిలిచారన్నారు. ఈ విషయాన్ని ఓ పోలీస్ అధికారే స్వయంగా తనతో చెప్పారన్నారు. 'రాజాసింగ్ ! నీ పైన పీడీ ఆక్ట్ వేస్తున్నాం. మీ బీజేపీ వాళ్లు కూడా వేయండి అన్నారు' అని చెప్పినట్లు తెలిపారు.

# మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు : ఎమ్మెల్యే గాంధీ



నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : రంజాన్ మాసం పర్వదినం ను పురస్కరించుకుని కొండాపూర్ డివిజన్ పరిధిలోని మార్తాండ్ నగర్ కాలనీ,మాదాపూర్ డివిజన్ పరిధిలోని ఆదిత్య నగర్ కాలనీ లో నిర్వహించిన దవాత్-ఏ - ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పాల్గొన్నారు.ఈ సందర్భంగా పిఎసి చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ రంజాన్ మాసం సందర్భంగా నిష్ఠతో పాటించే ఉపవాస దీక్షలు, దెట్కువ ప్రార్థనలతో సామరస్యం, శాంతి సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. రంజాన్ పర్వదినం ను పురస్కరించుకుని ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇవ్వడం చాలా అభినదించదగ్గ విషయం అని అదేవిధంగా తెలంగాణకు ప్రత్యేకమైన "గంగా జమునా తెహజీబ్" మరింతగా పరిఢవిల్లాలని, రంజాన్ పండుగ ప్రజా జీవితాల్లో సుఖ సంతోషాలను అందించాలని పిఎసి చైర్మన్ గాంధీ అభిలషించారు. రంజాన్ మాసం ఉపవాసం తో మంచి తనం ,సంస్కారం అలవడుతుందని ,మతసామరస్యానికి ప్రతీక అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, సాంబశివరావు, శ్రీనివాస్ చౌదరి,తిరుపతి, ఖాదర్ ,కరీం, ముస్లిం సోదరులు , ఖాసీం, లియాకత్, ,అబ్దుల్ మోయిజ్, మీర్,మహమ్మద్,కరీం,అజిమ్ ముస్లిం సోదరులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం పథకాన్ని యువత అందరూ సద్వినియోగం చేసుకోవాలి : జగదీశ్వర్ గౌడ్




నమస్తే హైదరాబాద్(శేరిలింగంపల్లి ): శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ గారు అధ్యక్షతన మంగళవారం నల్లగండ్ల లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ నాయకులు,కార్యకర్తలు,యూత్ కాంగ్రెస్ నాయకులు,మహిళ నాయకులతో 'రాజీవ్ యువ వికాసం' అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంచార్జ్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఐదు లక్షల మంది నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలను కల్పించాలనే సంకల్పంతో,యువత సాధికారత మరియు ఆర్థికాభివృద్ధికి తన నిబద్ధతను పునరుద్ఘాటిస్తూ,గౌరవ ముఖ్యమంత్రివర్యులు,గౌరవ మంత్రులు ఈ పథకం కోసం రు. 6,000/-(ఆరు వేల కోట్ల) కేటాయించడం జరిగిందని అన్నారు.ఈ పథకం కింద,లక్ష రూపాయల వరకు రుణాలకు 80 శాతం సబ్సిడీ,రెండు లక్షల వరకు ఉన్నవారికి 70 శాతం సబ్సిడీ,మూడు లక్షల వరకు ఉన్న రుణాలకు 60 శాతం సబ్సిడీ లభిస్తుందని తెలిపారు.ఈ పథకం షెడ్యూల్డ్ కులాలు (ఎస్.సి), షెడ్యూల్డ్ తెగలు (ఎస్.టి), వెనుకబడిన తరగతులు (బీసీ),(ఈ.డబ్లు.ఎస్) మైనారిటీ వర్గాల యువతకు స్వయం ఉపాధి రుణాలను అందిస్తుందని.

ప్రభుత్వ నోటిఫికేషన్ ప్రకారం,అర్హత కలిగిన లబ్ధిదారులకు స్వయం ఉపాధి యూనిట్లను స్థాపించడానికి 3 లక్షల రూపాయల వరకు ఆర్థిక సహాయం లభిస్తుందని.

దరఖాస్తుల పరిశీలన వచ్చే నెలలో ప్రారంభమవుతుందని మరియు ఎంపిక చేయబడిన లబ్ధిదారులకు జూన్ 2న,తెలంగాణ నిర్మాణ దినోత్సవం రోజున రాయితీ రుణ మంజూరు పత్రాలు అందుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర లేబర్ సెల్ ఉపాధ్యక్షులు నల్ల సంజీవ రెడ్డి,నియోజకవర్గ కార్డినెటర్ రఘునందన్ రెడ్డి,సీనియర్ నాయకులు బలింగ్ యాదగిరి గౌడ్,కృష్ణ ముదిరాజ్,డివిజన్ అధ్యక్షులు మరేళ్ల శ్రీనివాస్,శ్రీమతి.రేణుక,మాజీ కౌన్సిలర్ సునీత రెడ్డి,బాష్పక నాగమణి,బ్లాక్ ప్రెసిడెంట్ శ్రీదేవి,భాగ్యలక్ష్మి,మహిళ నాయకులు పార్వతి,పర్వీన్,జయ,ప్రియదర్శిని, అనిత,దుర్గ, శ్రీజ రెడ్డి,విజయ లక్ష్మి,నియోజకవర్గ నాయకులు శేఖర్ ముదిరాజ్,కావూరి ప్రసాద్, వీరేందర్ గౌడ్,కనకమామిడి నరేందర్ గౌడ్,వాసు,కట్ల శేఖర్ రెడ్డి,మిరియాల ప్రీతం,ఉరిటీ వెంకట్ రావు,మన్నెపల్లి సాంబశివరావు,పట్వారీ శశిధర్,సంగారెడ్డి,యాదయ్య గౌడ్,, నర్సింహ గౌడ్,లక్ష్మీ నారాయణ,ఖాజా,శివ,విష్ణు,సౌందర్య రాజన్,వాసు,కృష్ణ యాదవ్,కృష్ణ గౌడ్,విల్సన్,యలమంచి ఉదయ్ కిరణ్,రవి,వెంకన్న,శంకర్,వెంకటేష్ ముదిరాజ్,రవీందర్ రెడ్డి,నర్సింహ రెడ్డి,చెన్నయ్య సాగర్,వెంకట్ సాగర్,అంజన్న సాగర్,అమరేందర్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నితిన్,శివానంద్ రెడ్డి, ఆదిత్య,రాంబాబు,చందనగర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మధు, సుధాకర్, యాదయ్య, సత్తి రెడ్డి,రెహ్మాన్,వెంకట్ రెడ్డి,సంజీవ రెడ్డి,శివ కుమార్,హనుమంతు, నర్సింహ,అంజి, రాంబాబు,వెంకట్ రెడ్డి,పొచ్చన్న, గణేష్,ప్రభు,బాబ్జి,హరి,మౌలానా,సర్దార్, నరేంష్, అంజి, రవి,మల్లేష్,మహేష్,విష్ణు,కృష్ణ,ప్రభాకర్,కృష్ణ,సాజిద్,సయ్యద్ బాబా,భరత్,భీమ్ రావు,మోహన్ రెడ్డి,వెంకట్,ఎన్.ఎస్.యు.ఐ అధ్యక్షులు చంద్రమౌళి,వివేకానంద నగర్ డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చంద్రశేఖర్,కార్తీక్ గౌడ్,మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ అంటే అదీ.. మల్లారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు

మాత్రం బట్టలు విప్పుడు, కత్తులు దూసుడే అన్నట్లుగా సమావేశాల్లో కనిపిస్తోందంటూ కామెంట్స్ చేశారు. అంతే కాకుండా అసెంబ్లీ లాబీలో మల్లారెడ్డి, వివేక్ మధ్య జరిగిన సంభాషణ కూడా ఆసక్తికరంగా మారింది. పార్లమెంట్‌లో ఆనాడు మాజీ ప్రధాని వాజుపేయి లాంటి వారు మాట్లాడుతుంటే దేశ ప్రజలు ఆసక్తిగా ఎదురుచూసేవారని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు నాయుడు, రాజశేఖర్ రెడ్డి లాంటి నాయకులు సభలో మాట్లాడుతుంటే ప్రజలు టీవీలకు అత్తుకుని పోయేవారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత అసెంబ్లీలో కేసీఆర్ ఏం మాట్లాడతారని ఆసక్తి ఉండేదని చెప్పుకొచ్చారు. కానీ.. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీలో మాత్రం బట్టలు విప్పుడు, కత్తులు దూసుడే కనిపిస్తోందంటూ మాజీ మంత్రి వ్యాఖ్యలు చేశారు. ఇప్పుడీ కామెంట్స్ సంచలనంగా మారాయి.ఇక.. అసెంబ్లీ లాబీలో మల్లారెడ్డి, చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ మధ్య ఆసక్తికర సంభాషణ జరిగింది. ఈరోజు అసెంబ్లీ లాబీలో మల్లారెడ్డి, ఎమ్మెల్యే వివేక్ ఒకరికొకరు ఎదురుపడ్డారు. 'వివేక్‌ను.. నమస్తే మంత్రి గారు' అంటూ మల్లారెడ్డి పలకరించారు. ఇందుకు థాంక్స్ మల్లన్న అని పలకరించారు వివేక్ వెంకటస్వామి. రాష్ట్రంలో కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఫ్యామిలీ, వివేక్ వెంకటస్వామి ఫ్యామిలీదే హవా నడుస్తోందంటూ మల్లారెడ్డి కామెంట్స్ చేయగా.. బీఆర్ఎస్ హయంలో కేసీఆర్, మల్లారెడ్డిదే హవా నడిచిందని వివేక్ సమాధానం ఇచ్చారు. 'మేము అధికారం కోల్పోయాం మాదేం లేదన్న' అంటూ మల్లారెడ్డి అనడంతో ఇద్దరు నేతల మధ్య నవ్వులు పూశాయి.

# డేవిడ్ వార్నర్‌కు రాజేంద్రప్రసాద్ క్షమాపణలు

ప్రీరిలీజ్ ఈవెంట్‌లో వార్నర్‌నుపై రాజేంద్రప్రసాద్ సరదాగా కామెంట్స్ చేశారు. కానీ అందులో రాజేంద్రప్రసాద్ అభ్యంతరకరమైన పదాన్ని వాడారంటూ నిన్నటి నుంచి నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజేంద్రప్రసాద్‌పై చాలా మంది సీరియస్ అయ్యారు. ఆయన సరదాగా మాట్లాడినప్పటికీ ఆ విధానం కరెక్ట్‌గా లేదని చాలా మంది అభిప్రాయపడ్డారు. తన వ్యాఖ్యలు ట్రోల్‌కు గురవడంతో రాజేంద్రప్రసాద్ స్పందిస్తూ.. ఓ వీడియోను విడుదల చేశారు. డేవిడ్ వార్నర్ అన్నా, ఆయన క్రికెట్ అన్నా తనకు ఇష్టమని, అలాగే తమ సినిమాలంటే డేవిడ్ వార్నర్‌కు ఇష్టపడతారన్నారు. తమ మధ్య మంచి రిలేషన్ ఉందని, అయితే నిన్నటి తన వ్యాఖ్యలపై పలువురు అభ్యంతరం వ్యక్తం చేశారని.. ఇందుకు తాను క్షమాపణలు చెబుతున్నట్లు రాజేంద్రప్రసాద్ తెలిపారు.'డేవిడ్ వార్నర్‌ను పట్టుకొచ్చారు. డేవిడ్ వార్నర్‌ను క్రికెట్ ఆడవయ్యా అంటే డ్యాన్సులు వేస్తున్నాడు. మామూలోడు కాదండి వీడు. ఏయ్ వార్నరూ. బీ వార్నింగ్' అంటూనే రాజేంద్రప్రసాద్ అభ్యంతరకర పదాన్ని ఉపయోగించారు. ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తోంది. వార్నర్‌పై రాజేంద్రప్రసాద్ చేసిన కామెంట్స్‌పై నెటిజన్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాజేంద్రప్రసాద్ మాట్లాడిన తీరు బాగోలేదంటూ విమర్శలు గుప్పిస్తున్నారు.

# హైడ్రా అధికారులకు హెచ్చరికలు జారీ చేసిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్

నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : ఈ రాష్ట్ర ప్రభుత్వం కన్ను గుడిసెల్లో నివసిస్తున్న పేద ప్రజల మీద అత్యంత భక్తిశ్రద్ధలతో కొలిచే దేవాలయ భూములపై పడి సొమ్ము చేసుకోవాలని ఈ ప్రభుత్వం భావిస్తుంది. ఎట్టి పరిస్థితుల్లో అమ్మవారి పూజలకు అగాతం కలవకుండా కాపాడుకుంటాం- ఇచ్చిన నోటీసులను వెంటనే హైడ్రా అధికారులు వెనక్కి తీసుకోవాలి. లేనియెడల పెద్ద ఎత్తున ఉద్యమిస్తామిస్తామన్నారు. నానక్ రామ్ గూడ గ్రామ ప్రజలు ఎన్నో ఏళ్ల నుంచి భక్తిశ్రద్ధలతో కొలిచే కాళికామాత అమ్మవారి ఆస్తులకు ఈ రాష్ట్ర ప్రభుత్వం నోటీసులు ఇచ్చి హిందువుల మనోభావాలను, స్థానిక ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 400 వందల చరిత్ర ఉన్న ఆలయ భూమిని కొంతమంది ప్రైవేట్ వ్యక్తులకు అమ్ముకోవడానికి ఈ రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు విడ్డూరంగా ఉందని సుప్రీంకోర్టు, హైకోర్టు, పరిధిలో ఈ ఆలయ భూములకు హైడ్రాధికారులు అత్యుత్సాహంతో నోటిసులిచ్చి స్థానిక ప్రజలను, అమ్మవారి దర్శనానికి వెళుతున్న భక్తులను ఇబ్బంది పెడుతున్నారు అన్న విషయం తెలుసుకుని అమ్మవారిని ఈరోజు స్థానిక నాయకులతో దర్శించుకుని స్థానిలకు ధైర్యం కల్పిస్తూ, ఆలయాల జోలికొస్తే హైడ్రా అయినా, ప్రభుత్వం అయినా వదిలిపెట్టే ప్రసక్తి లేదని హెచ్చరిస్తూ ఇచ్చిన నోటీసులను వెంటనే వెనక్కి తీసుకోవాలని లేనియెడల భారతీయ జనతా పార్టీ అధిష్టానంతో చర్చించి పెద్ద ఎత్తున ఆలయ పరిరక్షణ కోసం ఉద్యమిస్తామని హైడ్రాధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు దర్శన్ సింగ్, కైలాస్ సింగ్, శివ సింగ్,కన్నయ్య లాల్, భారతీయ జనతా పార్టీ నాయకులు రాధాకృష్ణ యాదవ్,ఎల్లేష్ తిరుపతి, వరలక్ష్మి, కవిత, కిషన్ ,గోపాల్, సంకేశ్, బాలాజీ, మహేందర్, సుమన్,శూలాల్,అరుణ్, పాల్గొన్నారు.



# మాదిగలకు మంత్రివర్గంలో సముచిత స్థానం ఇవ్వాలి

### మాదిగ హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మైస ఉపేందర్ మాదిగ



హనుమకొండ మార్చి 25 (నమస్తే హైదరాబాద్):మాదిగల జనాభా నిష్పత్తి ప్రకారం ఎస్సీ వర్గీకరణ చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎం హెచ్ పి ఎస్ పక్షాన కృతజ్ఞతలు కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాదిగలకు మంత్రి స్థానం ఇవ్వకుండా కాలయాపన చేయడానికి తీవ్రంగా వ్యతిరేస్తున్నాం ఇప్పటికైనా మాదిగల పక్షాన నిలబడు తాను అని మంత్రివర్గ విస్తరణలో భాగంగా మాదిగలకు అవకాశం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

అతి తక్కువ శాతం ఉన్న కులాలకు ఏమో ఉన్నత పదవులు కానీ 12% ఉన్న మాదిగలకు మంత్రివర్గంలో స్థానం లేకపోవడం తీవ్రంగా విమర్శ చేశారు

నామినేటెడ్ పదవులల్లో కూడా మాదిగలకు సముచిత స్థానం కల్పించాలి

రాజీవ్ యువ వికాస్ పథకాన్ని రేషన్ కార్డు సంబంధం లేకుండా అమలు చేయాలి

గత ప్రభుత్వ హాయంలో 10 సంవత్సరాలు అధికారం లో ఉండి ఒక్క రేషన్ కార్డు ఇవ్వకపోవడం వల్ల నేడు మీరు ఇచ్చే ప్రభత్వ పథకాలలో రేషన్ కార్డు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని రేషన్ కార్డు లేకుండా అందరికీ రాజీవ్ యువ వికాస్ పథకాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

## మంత్రి సీతక్కను మర్యాదపూర్వకంగా కలిసిన మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు

దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్ ): పాలకుర్తి శాసనసభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మాత్యులు శ్రీమతి సీతక్క హైదరాబాద్‌లోని అసెంబ్లీ ప్రాంగణంలోని వారి ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సమావేశంలో పాలకుర్తి నియోజకవర్గంలో ఆర్డబ్ల్యూఎస్ (గ్రామీణ తాగునీటి సరఫరా) శాఖకు సంబంధించిన అభివృద్ధి పనులపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే , శాఖ పరిధిలో చేపట్టబడ్డ పనుల్లో రూ. 2 లక్షలకుపైగా విలువ ఉన్న పనులకు మాత్రమే టెక్నికల్ క్యూసీ పెట్టాలని, రూ. 2 లక్షలు లోపు పనులకు క్యూసీ పెట్టకూడదని మంత్రికి వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే విన్నపాన్ని మంత్రి సానుకూలంగా పరిగణించి, సంబంధిత అధికారులతో చర్చించి, అవసరమైన మార్గదర్శకాలు జారీ చేయనున్నట్లు హామీ ఇచ్చారు. ఈ చర్యల ద్వారా చిన్న స్థాయి పనులు త్వరితగతిన ప్రారంభమయ్యే అవకాశముంది. ఇది గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యల పరిష్కారానికి దోహదపడుతుంది. పాలకుర్తి నియోజకవర్గ ప్రజల అభివృద్ధికి మద్దతుగా ఎమ్మెల్యే చొరవ ప్రజల్లో విశ్వాసం పెంచుతుంది. ఎమ్మెల్యే శ్రీమతి యశస్విని రెడ్డి వెంట పాలకుర్తి బ్లాక్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, దేవరుప్పుల మండల అధ్యక్షులు నల్ల శ్రీరామ్, తదితరులు, ఉన్నారు.



## మెగా డీఎస్సీపై సీఎం చంద్రబాబు కీలక ప్రకటన..

అమరావతి, మార్చి 25: ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం 16,347 ఉపాధ్యాయ పోస్టులు భర్తీకి సంబంధించిన మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌పై ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక ప్రకటన చేశారు. ఏప్రిల్ మొదటి వారంలోనే మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వనున్నట్లు సీఎం చంద్రబాబు ప్రకటించారు. నోటిఫికేషన్ అనంతరం వెనువెంటనే భర్తీ ప్రక్రియ చేపట్టి.. పాఠశాలల ప్రారంభం నాటికి పోస్టింగ్‌లు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన సమావేశంలో చంద్రబాబు ఈ మేరకు మాట్లాడుతూ.. గత ఐదేళ్లలో వైసీపీ పాలనకు విసిగెత్తిన ప్రజలు మాకు విస్తృత మద్దతు ఇచ్చారు. రాష్ట్రాన్ని పునర్నిర్మించే ప్రక్రియ చేపట్టామన్నారు. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన ప్రజలందరికీ అందాలని, ఆ దిశగా చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. వచ్చే నెల మొదటి వారంలో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తామని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు తెలిపారు. జూన్‌లో పాఠశాలలు తెరిచేలోపు నియామకాలు పూర్తి కావాలని అధికారులను ఆదేశించారు. అలాగే మే నెలలో తల్లికి వందనం పథకం ప్రారంభించి, రూ.15 వేల చొప్పున కుటుంబంలో ఎంత మంది పిల్లలుంటే అంతమందికి ఇస్తామని స్పష్టం చేశారు. పాఠశాలలు తెరిచేలోగా ఈ పథకం కింద ఆర్థిక సాయం అందిస్తామని తెలిపారు. స్వర్ణాంధ్ర 2047 విజన్‌కు 10 సూత్రాల ఆధారంగా పని చేయాలని, రాష్ట్రం, జిల్లా, నియోజకవర్గం, మండలం, గ్రామ సచివాలయ పరిధి వరకూ ప్రణాళికలు చేరాల్సిందేనని అధికారులకు సూచించారు. జీఎస్‌డీపీ, జీవీఏలతో పాటు తలసరి ఆదాయం కూడా గణనీయంగా పెంచాలని అన్నారు. వచ్చే ఏడాదికి 15 శాతం ప్లస్ జీఎస్‌డీపీ సాధించేలా కలెక్టర్లు కృషి చేయాలని, అందుకు వ్యవసాయం, పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్లను సీఎం చంద్రబాబు ఆదేశించారు. కాగా ఇప్పటికే కూటమి సర్కార్ డీఎస్సీ సిలబస్ విడుదల చేయగా.. వచ్చే నెలలోనే 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదల చేయనున్నారు.

# ఫణిగిరి బౌద్ధ క్షేత్రంలో హెరిటేజ్ టూర్ నిర్వహించాలి

## బోధిసత్వ ఫౌండేషన్ అధ్యక్షులు పులిగిల్ల వీరమల్లు యాదవ్



నాగారం, నమస్తే హైదరాబాద్ :(మార్చి 25)

తెలంగాణ సంస్కృతి ప్రతిబింబించేలా రాష్ట్ర ప్రభుత్వం మే 7 నుండి హైదరాబాదులో నిర్వహించబోయే మిస్ వరల్డ్ అందాల పోటీలలో భాగంగా ఆధ్యాత్మిక వారసత్వ ప్రదేశమైన ఫణిగిరి బౌద్ధ క్షేత్రంలో హెరిటేజ్ టూర్ నిర్వహించాలని బోధిసత్వ ఫౌండేషన్ అధ్యక్షుడు పులిగిల్ల వీరమల్లు యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఒక ప్రకటనలో వారు మాట్లాడుతూ మిస్ వరల్డ్ అందాల పోటీలలో పాల్గొనే 140 దేశాల ప్రపంచ సుందరీమణులు తెలంగాణలో ఆధ్యాత్మిక వారసత్వ ప్రదేశాలైన యాదగిరిగుట్ట, నాగార్జునసాగర్ బుద్ధవనం ప్రాజెక్టు, వరంగల్ రామప్ప టెంపుల్ సందర్శించనున్నారని అందులో భాగంగా ప్రపంచ గొప్ప వారసత్వ సంపదగా విరాజిల్లిన ఫణిగిరి బౌద్ధ క్షేత్రాన్ని ఇటీవల కాలంలో బుద్ధిష్ట సర్క్యూట్ లో భాగం చేయడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ద్వారా హెరిటేజ్ లో చేర్చబడిందని, వారసత్వ సంపదలో భాగంగా ఫణిగిరి బౌద్ధ క్షేత్రంలో మిస్ వరల్డ్ హెరిటేజ్ టూర్ నిర్వహించాలని పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుకు,ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రపంచ పటంలో ఫణిగిరి బౌద్ధ క్షేత్రం అభివృద్ధి జరిగేలా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కృషి పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఫణిగిరి బౌద్ధ క్షేత్రంలో సీసీ రోడ్ల నిర్మాణం ఈరోజు ప్రారంభించారని, అందుకు సహకరించిన స్థానిక శాసన సభ్యులు మందులు సామేల్ కు, ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డికి, రోడ్లు భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి, మాజీ మంత్రి దామోదర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిదంగా ఫణిగిరి బౌద్ధ క్షేత్రంలో గెస్ట్ హౌస్, కెఫిటీరియా, ప్రపంచంలో అతిపెద్ద బౌద్ధ మ్యూజియం ఏర్పాటు చేయాలని,అందుకు ఫణిగిరి ఎన్నారైలు కూడా తమ వంతుగా సొంత ఊరి అభివృద్ధికి సహకారం అందించడానికి ప్రభుత్వానికి సపోర్ట్ గా ఉంటామని ముందుకు వచ్చారని తెలిపారు. బౌద్ధ క్షేత్రం రక్షణ కోసం ఫణిగిరిలో పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలని కోరారు.

# అందని నీరు.... ఎండిన వరి పైరు....

### ఎండిన పొలాల్లో గిరిజన రైతుల నిరసన
### పంట ఎండిపోయి దిక్కుతోచని స్థితిలో రైతులు
### రైతుల నిరసనకు బిఆర్ఎస్ మద్దతు
### తాటికొండ సీతయ్య బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి మార్చి 25: తుంగతుర్తి మండల పరిధిలోని వెలుగుపల్లి ఆవాసం సింగారం తండా గ్రామపంచాయతీనీ కాంగ్రెస్ ప్రభుత్వం పైలట్ గ్రామంగా గుర్తించి రెండు నెలలు అవుతున్న ఒక్క రేషన్ కార్డు కూడా ఇంతవరకు ఇచ్చిన దాకలాలు లేవని ఎంతమంది పెళ్లిళ్లు చేసుకుని ఏరు పడి కుటుంబ సభ్యులు తమ ఉమ్మడి కుటుంబ కార్డు నుండి పేర్లను తొలగించుకొని కొత్త రేషన్ కార్డు వస్తదని గుప్పెడంత ఆశతో ఎదురు చూస్తే వారికి నిరాశ ఎదురయిందని అన్నారు. కాంగ్రెస్ తెచ్చిన కరువు వల్ల కాలువలో సరిగా నీరు చివరి ఆయకట్టు వరకు రాకపోవడం వలన వందల ఎకరాల కొద్ది యాసంగి పంటలు ఎండిపోయి రైతులు దిక్కు తోచని స్థితిలో ఉన్నారని అన్నారు. ఎన్నికల ముందు మహిళలకు వృద్ధులకు నిరుద్యోగులకు ఉ ద్యోగులకు కార్మికులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా పూర్తిగా ప్రభుత్వ అమలు చేయకపోను వాటిపై అసెంబ్లీలో గలమెత్తిన ప్రతిపక్ష నాయకుడు మాజీ మంత్రి ప్రస్తుత సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డిని అసెంబ్లీ నుండి సస్పెండ్ చేశారని ఎద్దేవా చేశారు. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తానని చెప్పి రుణమాఫీ చేయకపోగా కాంగ్రెస్ నాయకులు రైతులకు పూర్తి రుణమాఫీ చేశామని చెప్పిన మాటలను విన్న రైతులందరూ నవ్వుకుంటున్నారని ఇలాంటి 420 హామీలు ఇచ్చి ఒక్క హామీని కూడా పూర్తిగా అమలు చేయని కాంగ్రెస్ ప్రభుత్వానికి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన విధంగా బుద్ధి చెప్పాలని తాటికొండ సీతయ్య ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పద్మ శంకర్ నాయక్ స్థానిక బి ఆర్ ఎస్ నాయకులు చెన్ను నాయక్ నాగు నాయక్ రమేష్ నాయక్ గోపగాని వెంకన్న మరియు రైతులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పశువులకు మేతగా - ఎండిన పంటలను చూసి రైతన్న కన్నీరు

### పొలం ఎండి.. గుండె మండి అల్లాడు తున్న రైతన్నలు
### బోర్లు బావుల్లోను అడుగంటిన నీళ్లు
### పొట్ట కొచ్చిన పంటలు ఎండిపోవడంతో పశువులను మేపుతున్న రైతులు
### కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వంపై మండిపడ్డ రైతులు



దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్) మండలాల్లో యాసంగిలో వరి పంట సాగు చేసిన రైతులు పడుతున్న ఇబ్బందులపై ప్రత్యేక కథనం నమస్తే హైదరాబాద్ రిపోర్టర్ రామగిరి సోమేష్ : దేవరుప్పుల మండల కేంద్రంలోని లోడంగి కొమరయ్య అనే రైతు వ్యవసాయాన్ని నమ్ముకుని జీవిస్తున్న రైతులకు ఈ సీజన్ లో పడిన కష్టం నష్టంగా మారేలా ఉంది. పచ్చని పొలాల్లో భూమికి పచ్చని పందిరి వేసినట్లు ఉండే వరి పంటలు భూగర్భ జలాలు అడుగంటుతుండట%శీ% ఎండిపోయిన పైర్లని ఎర్రగా పసుపచ్చగా మారుతున్నాయి. వ్యవసాయానికి మూలధారమైన నీరు లేక సాగు చేసిన రైతులుకు కన్నీరు మిగులుతుంది. ఆ రైతు మూడు ఎకరాలు అప్పు చేసి సాగు చేస్తే పండే దిక్కు లేక పశువులకు మేతగా ఎండిన పంటలను చూసి రైతన్న కన్నీరు పెట్టుకున్నారు. ఆరు కాలం కష్టపడి సాగు చేసిన పంట నీరు లేక ఎండిపోతే. ఆ రైతు బాధ వర్ణ నాతితం దుక్కి దున్ని నారు పోసి పంట చేతికి వచ్చే సమయానికి దేవరుప్పుల మండలాల్లో వరి పంటకు నీరు అందక ఎండిపోతున్నాయి. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం రైతుల గురించి ఆలోచించకుండా మాయమాటలు చెప్పి పబ్బం కడుతున్నారని ఆ రైతు అన్నారు. బోరు బావుల్లో సరిపడా నీళ్లు లేనప్పటికీ వరి సాగు చేయడంతో పెట్టుబడి కూడా తిరిగి రాని పరిస్థితి ఏర్పడుతుందని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో ఆశలతో సేద్యం చేసిన రైతు కళ్ళలో పంటలను కాపాడుకోవడం ఎలా అనే నిస్సహాయత నెలకొంది. సాగైనా పంటలకు నీళ్లందక పంటలు ఎండిపోయి పెట్టిన పెట్టుబడులు కూడా రావనే గుబులు అన్నదాతల్లో నెలకొంది. గత ప్రభుత్వంలో తొమ్మిది సంవత్సరాల్లో రైతులు ఆనందంగా తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత వేలకు వేలు పెట్టుబడి పెట్టి కంటికి రెప్పలా కాపాడుకుంటూ వచ్చిన పంటలు పొట్ట దశలో నీళ్లు లేక కండ్ల ముందు ఎండిపోవడంతో రైతులు తల్లాడిలుతున్నారు . సాగునీరు రాక భూగర్భ జలాలు లేక గోస తీస్తున్నారు. బోర్లు బావులు నమ్ముకుని శక్తి మేరకే ప్రయత్నించిన. ప్రభుత్వానికి మొరపెట్టుకున్న ఫలితం లేకపోవడంతో ఎండుతున్న పంటను విధిలేని స్థితిలో పశువుల మేతకు వదిలిపెడుతున్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం మహిళా విభాగం ఎన్నిక.....

## మోటకొండూరు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గా బొడిగే శాంతమ్మ, పులి అలివేల....

నమస్తే హైదరాబాద్ : సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం మహిళా విభాగం మోటకొండూరు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గా మండలంలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన బొడిగే శాంతమ్మ, పులి అలివేల ను నియమించారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షురాలు పంజాల విజయ గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి పచ్చిమట్ల మాధవి గౌడ్ వారికి నియామకం పత్రం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంధర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న గీతా కార్మిక సంఘం మహిళా విభాగం మోటకొండూరు మండల అధ్యక్షురాలు బోడిగే శాంతమ్మ,మండల ప్రధాన కార్యదర్శి పులి అలివేల మాట్లాడుతూ ఎన్నికకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని గౌడ మహిళల అభివృద్ధి కోసం పాటు పడుతూ వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తూ వారిని చైతన్య పరుస్తామని తెలిపారు. ఎన్నికైన వారికి గ్రామస్తులు,మహిళలు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.



# పోచారం మున్సిపల్ పరిధిలో అక్రమ నిర్మాణల కూల్చివేత

పోచారం మార్చి 25 (నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, పోచారం మున్సిపల్ పరిధిలో ప్రభుత్వ భూమిలో అక్రమ కట్టడాలు కడుతున్నారన్న సమాచారంతో జాయింట్ కలెక్టర్ ఆదేశానుసారం, మంగళవారం తెల్లవారు జామున పోలీస్ వారి భారీ బందోబస్తు తో పోచారంలోని సర్వేనెంబర్ 35 లో, కాచువాని సింగారంలోని సర్వేనెంబర్ 66 లో అక్రమ కట్టడాలను కూల్చివేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిటి రాజేందర్, ఆర్ ఐ సాయిరాం, రెవిన్యూ సిబ్బంది శ్రీనివాస్ రెడ్డి, రాజేష్, ప్రవీణ్, పాల్గొన్నారు.





# ఉత్తమ మోటివేషన్ స్పీకర్ ట్రైనర్ గా సర్టిఫికెట్ అందుకున్న మీసాల రాజయ్య...

నమస్తే హైదరాబాద్ : సికింద్రాబాద్ హెూటల్ మినేర్వా గ్రాండ్ లో ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ఆంధ్ర ప్రదేశ్ తెలంగాణ రాష్ట్రానికి చెందిన వ్యక్తుల నైపుణ్యతకు సంబంధించి రెండు రోజుల కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఫౌండర్ గంప నాగేశ్వరరావు ప్రెసిడెంట్ రామచంద్రుడు వైస్ ప్రెసిడెంట్ మాధవి సినిమా యాక్టర్ ప్రదీప్ పాల్గొనడం జరిగింది. ఇందులో యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలోని కొల్లేరు గ్రామానికి చెందిన మీసాల రాజయ్య మోటకొండూరు మండలంలో సెయింట్ పీటర్స్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అద్భుతంగా ప్రతిభ కనబరిచిన ఆయనకు యాక్టర్ ప్రదీప్ కుమార్ గంప నాగేశ్వరరావు చేతుల మీదుగా మోటివేషనల్ స్పీకర్ ట్రైనర్ గా ప్రశంస పత్రం అందించారు. ఈ సందర్భంగా రాజయ్యని ప్రశంసిస్తూ ఆయన యొక్క సేవలు విద్యార్థులకు సమాజానికి చాలా అవసరం అని అదేవిధంగా తన నైపుణ్యం ద్వారా సమాజంలో అవగాహన పెంచాలని చెప్పారు. రాజయ్య యొక్క ప్రతిభ వల్ల ఆ ట్రైనింగ్ లో ఆయనకు మొదటి స్థానం రావడం గర్వకారణమని అభినందించారు.




# కేంద్ర మంత్రిని కలిసిన భువనగిరి మాజీ ఎంపీ బూర

నమస్తే హైదరాబాద్ : భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులు మరియు కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జెపి నడ్డా ని మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ ఎంపీ డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ బీబీనగర్ ఎయిమ్స్‌లో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన అవసరాన్ని ఆయన దృష్టికి తీసుకువెళ్లారు అలాగే తెలంగాణలో ఆయుష్మాన్ భారత్ పథకం అమలు కాకపోవడం వల్ల ప్రజలకు ఎదురవుతున్న నష్టాన్ని వివరించి, పరిష్కారానికి ఆయన చొరవ తీసుకోవాలని మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ కోరారు.



# పాత స్థలంలో ఇల్లు, నిర్మించుకుంటుంటే, సింగరేణి ఎస్ అండ్ పిసి సిబ్బంది తొలగించారు.




నమస్తే హైదరాబాద్ : మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో ని కన్నాల బస్తి పార్కు కు, ఆపోజిట్ గా, ఉన్న గత పాతస్థలంలో, ఇల్లు నిర్మించుకుంటుంటే, సింగరేణి ఎస్ అండ్ పిసి సిబ్బంది,మంగళవారం తొలగించారని. బండి రమాదేవి, దగిడే సుజాత, చిక్ష రమశ్రీ, ఆరోపించారు. మంగళవారం బెల్లంపల్లి ప్రెస్ క్లబ్ టేకుల బస్తి లో,ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడాతూ, గతంలో జెల్ల శంకరయ్య కౌన్సిలర్ గా ఉండగా, ఆ స్థలాన్ని ఇంటి నిర్మాణాల కోసం కేటాయించారని, అప్పటి పరిస్థితుల్లో నీటి వసతి,విద్యుత్ సౌకర్యం, లేక ఇల్లు నిర్మించుకోలేక వదిలి పెట్టుకొని, వేరే ఇళ్లలో అద్దెకు ఉంటున్నామని అన్నారు. అద్దెకు ఉండడం ఇబ్బందిగా ఉండడంతో, ప్రస్తుతం ఇల్లు నిర్మించుకుందామని ప్రయత్నాలు చేస్తా ఉంటే,మున్సిపల్ అధికారులు, సింగరేణి ఎస్ అండ్ పిసి, సిబ్బంది, నిర్మాణాలను నిలిపివేయగా, స్థానిక ఎమ్మెల్యే గడ్డం వినోద్ తో మాట్లాడించగా, వారం రోజులు ఆగిన సింగరేణి సిబ్బంది, మంగళవారం వచ్చి, సిమెంట్ ఫోల్స్, ఐరన్ పైపులు,తొలగించారని, దీనికంతటికి కారణం, మాజీ కౌన్సిలర్ పొట్ల సురేష్, అని వారు ఆరోపించారు. ఈ విషయమై మాజీ కౌన్సిలర్ పొట్ల సురేష్, తో మాట్లాడగా,ఆ కూల్చివేతలో తనకు ఎలాంటి సంబంధం లేదని, బస్తిలో బహిరంగ విచారణకు సిద్ధమని అన్నారు. కూల్చివేతలపై, సింగరేణి ఎస్ అండ్ పిసి అధికారులను, వివరణ కోరగా, అది సింగరేణి స్థలమని, వారు ఆరోపించినట్లు సింగరేణి సంస్థ ఇల్లు నిర్మించుకోవడానికి వారికి ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని, అక్రమంగా నిర్మాణాలు చేస్తూ ఉంటే వాటిని తగిన గడువు ఇచ్చి, వారం తొలగించకపోవడంతో, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తొలగించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బండి రమాదేవి, దగిడే సుజాత, చిక్ష రమశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

# వివోఏ ల ముందస్తు అరెస్ట్

నమస్తే హైదరాబాద్ : ఆత్మకూర్ (యం) మండలం గ్రామ సంఘం సహాయకుల (వివోఏ) సమస్యల సాధనకై రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఛలో హైదరాబాద్ తరలివెళ్లకుండా వెళ్లకుండా వివోఏ లను ఆత్మకూర్ (యం) పోలీస్ స్టేషన్ పరిధి లో ముందస్తు అరెస్ట్ చేయడం చేయడం జరిగింది. అరెస్ట్ అయిన వారిలో వివోఏ ల సంఘం నాయకులు వేముల నర్సింహ్మా, మొలుగురి శిరీష,తవిటి స్వప్న, పాశం శ్యామల లు ఉన్నారు.



# గజ్వేల్ లో...కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు కృషి చేయండి

# సారిక రెడ్డిని అభినందించిన సీఎం రేవంత్ రెడ్డి



నమస్తే హైదరాబాద్ : గజ్వేల్ లో కాంగ్రెస్ జెండా ఎగిరే విధంగా పార్టీ పటిష్టత కోసం కృషి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. మహిళా కాంగ్రెస్ నేత ఊడేం సారిక రెడ్డిని ఈ సందర్భంగా ఆయన అభినందిస్తూ కష్టపడిన ప్రతి కార్యకర్తకు పార్టీలో సముచిత గౌరవం, గుర్తింపు ఉంటుందని స్పష్టం చేశారు. కార్యకర్త స్థాయి నుండి వచ్చిన తాను కార్యకర్తల కష్టసుఖాలు తెలుసని, వారికి ఎప్పుడు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు అ%శీ%క్షా రెడ్డి చేపట్టిన పోరుబాట పాదయాత్ర సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి గజ్వేల్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులను తన దగ్గరకు పిలిపించుకొని మాట్లాడుతున్న సందర్భంలో ఈ పరిణామం చోటుచేసుకుంది. అయితే సారిక రెడ్డి తన వివరాలను సీఎం రేవంత్ రెడ్డికి వివరిస్తూ తాను రాజకీయ కుటుంబం నుండి రాగా, మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డికి దగ్గరి బంధువునని గుర్తు చేశారు. సిద్దిపేట కలెక్టరేట్ కార్యాలయం నుండి పోరుబాట పాదయాత్ర సందర్భంగా వందలాదిగా తరలివచ్చిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలలో తాను ఒకరినని ఆమె తెలిపారు. మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆధ్వర్యంలో తామంతా పార్టీ కోసం పనిచేస్తున్నామని, పనిచేసే కార్యకర్తలను అధిష్టానం గుర్తించాలని ఆమె సీఎం రేవంత్ రెడ్డిని కోరినట్లు మీడియాతో చెప్పారు.



# జిల్లా అడిషనల్ కలెక్టర్ పి రాం బాబు చేతుల మీదగా ప్రశంస పత్రం అందుకున్న సాంస్కృతిక సారధి జిల్లా టీంలీడర్ శ్రీకాంత్

నమస్తే హైదరాబాద్ : వాటర్ షెడ్ యాత్ర ప్రారం భోత్సవ కార్యక్రమంలో పెరుగుతు న్న భూతాపాన్ని తగ్గించడంకొరకు భూగర్భజలాల పెంపుకొరకు తీసు కోవలసిన జాగ్రత్తల పై అవగాహన కల్పించినందుకుగానుసూర్యాపేట జిల్లా అడిషనల్ కలెక్టర్(రెవిన్యూ) పి.రాంబాబు చేతులమీదుగాప్రశం స పత్రంఅందుకుంటున్న సాంస్కృ తిక సారధి సూర్యాపేట జిల్లా టీం లీడర్ పాలకుర్తి శ్రీకాంత్.ఈ కార్య క్రమంలో డి ఆ ర్ డి ఏ పీడీ అప్పా రావు,ఎంపిడిఓగోపి,ఎంఇఓ.బాలు నాయక్,పంచాయతి రాజ్ డిపార్ట్ మెంట్ అధికారులు ప్రజలు తదిత రులు పాల్గొన్నారు.

# ఈనెల 28న ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎమ్మార్వో ఆఫీస్ ముందు జరుగు ధర్నాను జయప్రదం చేయండి

## సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి

నమస్తే హైదరాబాద్ : బీబీనగర్ మండలంలో పేరుకుపోయిన ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 28న ఎమ్మార్వో ఆఫీస్ ముందు జరుగు ధర్నాలో రాజకీయాలకతీతంగా ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మంగళవారం రోజున బ్రాహ్మణపల్లి రోడ్ చౌరస్తాలో ధర్నాకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వాలు మారినా మండలంలో దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న సమస్యలు పరిష్కారం కాక ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారని అన్నారు. ముఖ్యంగా జాతీయ రహదారిపై బీబీనగర్ లో ఫుట్ ఓవర్ బ్రిడ్జి లేకపోవడం మూలంగా ప్రయాణికులు ప్రమాదాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా రుద్రవెల్లి జూలూరు మధ్యన మూసీ నదిపై అర్ధాంతరంగా ఆగిపోయిన బ్రిడ్జి పనుల వల్ల భారీ వర్షాలు కురిసినప్పుడు బీబీనగర్ పోచంపల్లి మధ్యన రాకపోకలు బంద్ అవుతున్నాయని అన్నారు. జరుగుతున్న బడ్జెట్ సమావేశాల్లో ఇందుకు సంబంధించిన నిధులు కేటాయించి పూర్తి చేయాలని అన్నారు. పెండింగ్ లో ఉన్న రోడ్ల పనులను వెంటనే పూర్తి చేసి ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని అన్నారు. గ్రామ సభల్లో



ఎంపిక చేసిన లబ్ధిదారులకు వెంటనే ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇవ్వాలని అన్నారు. రేషన్ కార్డులు, పెన్షన్ రెట్టింపు, పెళ్ళికానుక – షాదీ ముబారక్ లకు చెక్కులతో పాటు తులం బంగారం, మహిళలకు నెలకు 2500/– రూపాయల చొప్పున, ఇంటర్ పైబడిన విద్యార్థినిలకు స్కూటీలు పంపిణీ చేయాలని అన్నారు. రాయరావుపేటలో సర్వేనెంబర్ 178 ప్రభుత్వ భూములు ఆ గ్రామానికి చెందిన పేదలకు స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని అన్నారు. బీబీనగర్ లో ఆస్తి పన్ను చెల్లించిన ఇండ్ల వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలని, లిప్రసి కాలనీలో ఉన్న డంపింగ్ యార్డ్ ను అక్కడి నుండి తరలించి వేరేచోట ఏర్పాటు చేయాలన్నారు. పై సమస్యల పరిష్కారం కోసం జరిగేటటువంటి ధర్నాలో అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి ఓవల్దాస్ సతీష్, నాయకులు ఆకుల రమేష్, గొలనుకొండ బాలరాజు, నోముల ఎల్లారెడ్డి, శాసనం కృష్ణారావు, లింగాల బాలయ్య, బానోత్ కుమార్, శ్రీను, తోకల గణపతి, రంగులాల్ తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ గారిపై తప్పుడు ఆరోపణలు చేసిన బండి సంజయ్ పె చర్యలు తీసుకోవాలి

## మండల ప్రధాన కార్యదర్శి అల్లాపురం శ్రీనివాస్



నమస్తే హైదరాబాద్ : ఈ సందర్భంగా అల్లాపురం శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రింటింగ్ చేసి దొంగనోట్లు పంచారంటూ... స్థాయిని మరిచి నిరాధారణ వాక్యాలతో కెసిఆర్ గారి ప్రతిష్టను దెబ్బతిసేలా మాట్లాడి ప్రజలకు తప్పుడు సాంకేతలు ఇస్తున్న కేంద్ర సహాయ మంత్రి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ పై చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల మాజీ రైతు బందు అధ్యక్షులు ఖాజాపాషా, మబ్బు రాజు, ఎర్ర ఆనంతి, మౌలాన, సుదర్శన్, అశోక్, ఖాదీర్, కుదురత్, రావుల నర్సిములు, డాక్టర్ నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

# సాంకేతిక ఉద్యోగుల సంఘం హ్యాట్రిక్ సాధించిన వుల్లా శ్రీనివాస్

నమస్తే హైదరాబాద్ : :కాకతీయ యూనివర్సిటీ సాంకేతిక ఉద్యోగుల సంఘం అధ్యక్షులుగా హ్యాట్రిక్ సాధించిన డాక్టర్ వుల్లా శ్రీనివాస్ సేవలు అమోఘమని కేయూ మాదిగ ఉద్యోగుల సంఘం అధ్యక్షకార్యదర్శులు డాక్టర్ పోడేటి శ్రీనివాస్,డాక్టర్ ఎన్.సుజాతలు అన్నారు. మంగళవారం కేయూ బయోటెక్నాలజీ విభాగంలో వర్సిటీ సాంకేతిక ఉద్యోగుల సంఘం అధ్యక్షులుగా వరుసగా ఎన్నికైహ్యాట్రిక్ సాధించిన డాక్టర్ వుల్లా శ్రీనివాస్ కు పుష్పగుచ్ఛం, శాలువతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కేయూ మాదిగ ఉద్యోగుల సంఘం అధ్యక్షకార్యదర్శులు డాక్టర్ పోడేటి శ్రీనివాస్,డాక్టర్ ఎన్.సుజాతలు మాట్లాడారు. కాకతీయ యూనివర్సిటీలో ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సంఘం జనరల్ సెక్రటరీగా,ఆల్ ఇండియా వర్సిటీ ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షులు విధులు నిర్వహిస్తూ ఉద్యోగుల సంక్షేమ కోసం పాటుపడుతున్న డాక్టర్ వుల్లా శ్రీనివాస్ కృషిని కొనియాడారు.భవిష్యత్లోనూ



వర్సిటీతో పాటు ఇతర వర్గాల ఉద్యోగులు,ప్రజల సంక్షేమం కోసం వుల్లా శ్రీనివాస్ పాటుపడదుతారని చెప్పారు.ఈ కార్యక్రమంలో కేయూ ఇంజనీరింగ్ కళాశాల సూపరింటెండెంట్ బోల్సేపాక ప్రభాకర్,డాక్టర్ సంగాల ఎప్రామ్ రాజ్,బొక్క మొగిలి,గాదె సుమన్,మహర్షి, ఇంద విజయరావు,శోభన్ బాబు, మంద శ్యాం,రణధీర్,సాగర్, తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదిని అతి దారుణంగా హత్య

నమస్తే హైదరాబాద్ : వికారాబాద్ జిల్లా కేంద్రము: ఓ న్యాయవాది ని అతి దారుణంగా హత్య చేసిన ఘటన ను నిరసిస్తూ వికారాబాద్ జిల్లా కోర్టు న్యాయవాద సంఘము అధ్యక్షులు అశోక్ కుమార్ గారి అధ్వర్యంలో సీనియర్ మరియూ జూనియర్ న్యాయవాదులు పాల్గొని దారుణాన్ని ఖండించారు.... న్యాయవాదులు విధులను బహిష్కరించి పెద్ద ఎత్తున నిరసనలు చేశారు. న్యాయవాదుల పై దాడులను అరికట్టేందుకు ప్రభుత్వాలు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని , కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు న్యాయవాదుల పరిరక్షణ కు పటిష్ట మైన చర్యలు తీసుకోవాలని అందులో భాగంగా న్యాయవాదుల కు రక్షణ కల్పించేలా ప్రత్యేక చట్టాలు తేవాలని వారు డిమాండ్ చేశారు. మడ్డి అశోక్ కుమార్ బారాసోసియేషన్ అధ్యక్షులువికారాబాద్ జిల్లా కోర్ట్ న్యాయ సముదాయము



# స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి.

## బి ఆర్ఎస్ జిల్లా నాయకులు యశిల్ గౌడ్ డిమాండ్.



నమస్తే హైదరాబాద్ : రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు జడల యశిల్ గౌడ్ మంగళవారం డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు పూర్తవుతున్నా ఇంకా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోవడం తో గ్రామాల లో సమస్యలు పెరిగాయని అన్నారు.. రాష్ట్రంలో రేషన్ కార్డులు ఇస్తామని, ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని, మహిళలకు 2500 ఇస్తామని, తులం బంగారం ఇస్తామని అమలు చేయలేదన్నారు.. రానున్న రోజుల్లో తెలంగాణలో బి ఆర్ ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు.

# ఉపాధి హామీ పనులను రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా చేపట్టాలి...

## తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి నాగయ్య డిమాండ్



నమస్తే హైదరాబాద్ : నర్సంపేట : రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఉపాధి హామీ పనులను వేగవంతం చేసి వలసలను నిరోధించే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఉపాధి హామీ సమస్యలపై పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేపడతామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ఆయన హెచ్చరించారు

ఈరోజు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వరంగల్ జిల్లా కమిటీ సమావేశం నమిండ్ల స్వామి అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన జి నాగయ్య మాట్లాడుతూ.. ఉపాధి హామీని కేంద్ర ప్రభుత్వం రోజురోజుకు నిర్వీర్యం చేస్తూ వ్యవసాయ కార్మికులను కుదించే చర్యలను చేపట్టడమే కాకుండా ఉపాధి హామీ జాబ్ కార్డులను ఏరి వేసే చర్యలను చేపట్టి గ్రామాల్లోని ఉపాధి కూలీలను పనికి దూరంగా చేసే చర్యలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చేపడుతుందని అదే సందర్భంగా కేంద్ర ప్రభుత్వం చెరువు కూటిక పనులను చేపట్టకూడదని చెరువుల్లో కూలీలు పని చేయకూడదని నిర్ణయం చేయడం మూలంగా గ్రామాల్లో కూలీలు మరెక్కడా పనిచేయగలుగుతారని ఆయన ప్రశ్నించారు కేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం ఉపాధి కూలీలను పనులకు దూరం చేసే విధంగా ఉపాధి హామీ నిధుల కోతగాని పని ప్రదేశాల్లో ఎస్ఎంఎస్లు పంపడం ఉదయం నుండి సాయంత్రం వరకు ఎండల్లో పనిచేయాలని నిర్ణయాలు అలాగే ఉపాధి హామీ చట్టం వచ్చినప్పుడు ఉన్నటువంటి అనేక సౌకర్యా లు మంచినీళ్లు టెంట్లు పిల్లలను ఎత్తుకోవడానికి ఆయాలను గాయాలయితే మెడికల్ కిట్లు పనిచేసిన కూలీలకు గడ్డపార పారలు అనేక రకాలైన వసతులు ఉండేవని కానీ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ సౌకర్యాలు అన్నిటిని కోత విధించడమే కాకుండా వేతనాలు చాలా దారుణంగా పడిపోయి 100 రూపాయలు 50 రూపాయలు మాత్రమే పడుతున్నాయని దీనివల్ల ఉపాధి కూలీలు పనిచేయాలని ఆలోచన నుండి ఈ పనికి వెళ్లకూడదని ఆలోచన వచ్చే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వారి చర్యలు ఉంటున్నాయని ఆయన అన్నారు ఉపాధి హామీ పట్టణీకరణ పేరుతో అనేక గ్రామాలను మునిసిపాలిటీ గ్రేటర్ వరంగల్ పేరిట గ్రామాలను విలీనం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయాలు చేశాయని కానీ ఆ గ్రామాలు ఈరోజు వారికి గ్రామీణ ప్రాంత వాతావరణంలోనే కొనసాగుతున్నాయని కానీ వారికి ఉపాధి హామీ పథకం వర్తించదని నిర్ణయాన్ని ఈ ప్రభుత్వాలు తీసుకురావడం చాలా దారుణం అని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి పట్టణాల్లో విలీనమైన అనేక గ్రామాల్లో ఉపాధి హామీ పనులను కొనసాగించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు అలాగే రాష్ట్రంలో గతంలో మెట్ల వ్యవస్థ కొనసాగేదని గత టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చినాక తర్వాత మెట్ల వ్యవస్థను పూర్తిగా రద్దు చేయడం మూలంగా కూలీలకు అధికారులకు మధ్య వారధిగా ఉన్నటువంటి ఈ వ్యవస్థను ఈ ప్రభుత్వమైనా పునర్నిర్మాణం చేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు గత సంవత్సరాలుగా ఉపాధి హామీ పనులు చేసిన వారికి వాచర్లకు ఈప్పటి వరకు వేతనాలు పెండింగ్లో ఉన్నాయని వెంటనే రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి పెండింగ్ వేతనాలను విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ ఉపాధి హామీ కూలీలకు రోజు కూలి 500 రూపాయలు ఇవ్వాలని పని జరిగే ప్రదేశంలో ప్రమాదవశాత్తు గాయాలైన మరణించిన 50 లక్షల ఎక్స్రేసి ఈ ప్రభుత్వం ఇవ్వాలని డిమాండ్చేశారు ఉపాధి హామీలో అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లను రెగ్యులర్ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు ఉపాధి హామీ చట్టంలో ఉన్న అనేక అంశాలను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవాలని పని ప్రదేశాల్లో నీడ మంచినీళ్లు ఓఆర్ఎస్ ప్యాకెట్లు సరఫరా చేయాలి లేనియెడల తెలంగాణ రాష్ట్రంలో పరిపాలిస్తున్న ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేక పెరుగుతుందని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని సూచించారు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ కూలీల సమస్యలను కార్మికుల సమస్యలను రైతాంగం గిట్టుబాటు ధరల సమస్యలను అలాగే పేద ప్రజలు ఎదుర్కొంటున్న నిత్యవసర వస్తువుల ధరల నియంత్రణ సమస్యలను ఈ దేశంలో కార్మికులు వారి వేతన సమస్యలను పరిష్కరించకుండా కులం మతం పేరుతో ప్రజలను రెచ్చగొట్టి ఎదుటి కులాన్ని తక్కువ చేసి చూపే కుట్టిలో ప్రయత్నాలను కొనసాగిస్తూ ప్రజల్లో వైశాల్యాలను రెచ్చగొట్టినటువంటి బిజెపి ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో కూడా వ్యవసాయ కార్మికులు సరైన రీతులో బుద్ధి చెప్పాలని ఆయన రాష్ట్ర ప్రజలని పిలుపునిచ్చారు ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శి భూక్య సమ్మయ్య జిల్లా నాయకులు పుచ్చకాయల నరసింహారెడ్డి ఇస్లావత్ రవి నాయక్ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం తరుపున ఏర్పాటు చేసిన “రంజాన్ ఇఫ్తార్ విందు”...పాల్గొన్న మేడ్చల్ శాసనసభ్యులు



నమస్తే హైదరాబాద్ : మేడ్చల్ నియోజకవర్గం శామీర్ పేట్ మండల కేంద్రంలోని జామ మస్జీద్ లో ప్రభుత్వం తరుపున ఏర్పాటు చేసిన “రంజాన్ ఇఫ్తార్ విందు” కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ముస్లిం సోదరులతో కలిసి నమాజ్ చేసిన అనంతరం వారితో కలిసి సహపంక్తి భోజనం చేయడం జరిగింది.

# “మహనీయుల జయంతి సందర్భంగా విగ్రహాల చుట్టు మరమ్మతులు చెప్పటాలి: బర్రె జహంగీర్

నమస్తే హైదరాబాద్ : మహనీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు మహనీయుల విగ్రహాల చుట్టు పరిసరాల్లను పరిశుభ్రంగా ఉంచి మరమ్మతులను పాటించాలని మున్సిపల్ కమీషనర్ రామలింగం ను బర్రె జహంగీర్ భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ కోరారు. మంగళవారం భువనగిరి మున్సిపల్ కార్యాలయంలో మాజీ కౌన్సిలర్లు, దళిత బహుజన సంఘాల నాయకులతో కలిసి వినతిపత్రం సమర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలతో ఏప్రిల్ 5న బాబు జగ్జీవన్‌రామ్ జయంతి తోపాటు 14న డాక్టర్ బీఅర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఎస్సీ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించేందుకు ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్లు చేస్తున్నారని మహనీయుల విగ్రహాల వద్ద మరమ్మతులు చేపట్టి చుట్టుపక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ముందస్తుగా ప్రణాళికలు సిద్ధం చేసి పరిశుభ్రత పాటించేలా చూడాలని కోరారు. జిల్లా కేంద్రంలో మహనీయుల జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తామని ఈసందర్భంగా ఆయన అన్నారు ఆయన వెంట మాజీ కౌన్సిలర్ ఈరపాక నరసింహ, సిరిపంగ శివలింగం, ఇటికల దేవేందర్ మాదిగ, డాకురి ప్రకాష్, నాగారం శంకర్ తదితరులు పాల్గొన్నారు



# ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తనయుడు అవియుక్త్ రెడ్డి జన్మదిన సందర్భంగా రామాలయంలో మొక్కనాటించిన వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య



నమస్తే హైదరాబాద్ : నెక్కొండ మండలం పెద్ద కొర్పోల్ గ్రామం రామాలయం ప్రాంగణంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తనయుడు దొంతి అవియుక్త్ రెడ్డి జన్మదిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షులు బిర్రు కమలహాసన్ వారి ఆధ్వర్యంలో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ అవార్డు గ్రహీత వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య మర్రి చెట్టు మొక్క ను నాటించడం జరిగింది. ఈ సందర్భంగా వన ప్రేమికుడు సమ్మయ్య మాట్లాడుతూ ఈ రామాలయంలో కి వచ్చే మానవాళి ప్రాణవాయువు పశుపక్షాదులకు గాలి నీడ ఫలములు అందించడం కోసం ఈ మర్రి చెట్టు మొక్క నాటడం జరిగిందన్నారు. ఈ మర్రి చెట్టు భవిష్యత్తు తరాల వరకు వట వృక్షం కావాలని మంచి వాతావరణం అందించాలని భగవంతుని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కమలహాసన్ మాజీ సర్పంచ్ మండే పద్మ కుమార్ స్వామి మాజీ ఎంపీటీసీ జమండ్ల సమ్మక్క రాములు కురుమ సంఘం అధ్యక్షులు దయ్యాల ఐలయ్య బొల్లు వెంకన్న బొల్లు శ్రీనివాస్ తదితరులు పాల్గొని ఈ సందర్భంగా దొంతి అవియుక్త్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# రైల్వే బ్రిడ్జి పనులు ప్రారంభించేందుకు రూ.50 లక్షల నిధులు మంజూరు..



నమస్తే హైదరాబాద్ : 14 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఘట్‌కేసర్ ఫ్లైఓవర్ పనులు ప్రారంభించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు వినతిపత్రం సమర్పించిన మాజీ మంత్రి, మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి . నాలుగు రోజుల క్రితం ఘట్కేసర్ మున్సిపాలిటీ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు బండారి శ్రీనివాస్ గౌడ్ , మల్లారెడ్డి గారి కలిసి వినతి పత్రం సమర్పించి నిధులు మందు రైటట్టు కృషి చేయాలని కోరడం జరిగింది. ఎంఎల్ఏ మల్లారెడ్డి భట్టి విక్రమార్క గారికి కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.వెంటనే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గారు స్పందించి పనులు ప్రారంభించేందుకు రూ.50 లక్షల నిధులు మంజూరు చేసి టోకెన్ నెంబర్ కూడా ఇవ్వడం జరిగింది. నిధులు మంజూరు చేసిన భట్టి విక్రమార్క గారికి నిధులు మంజురు అయ్యేటట్టు కృషిచేసిన మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి గారికి ఘట్కేసర్ మున్సిపాలిటీ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు బండారి శ్రీనివాస్ గౌడ్ మరియు ఘట్కేసర్ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు. ప్రజలు అభినందనలు తెలియజేశారు

# రైతులు ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## శాసనమండలి సభ్యులు బస్వరాజు సారయ్య

## రాష్ట్ర స్థాయి రైతు ఉత్పత్తిదారుల సంఘాల మేళాను ను రాష్ట్ర ఆయిల్ ఫెడ్ ఛైర్మెన్ జిల్లా కలెక్టర్ కుడా ఛైర్మెన్ తో కలిసి ప్రారంభించిన ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య

## మూడు రోజులపాటు కొనసాగనున్న మేళా








నమస్తే హైదరాబాద్ : రైతులు ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలని శాసనమండలి సభ్యులు బసవరాజు సారయ్య అన్నారు.మంగళవారం వరంగల్ జిల్లా నగర 43 వ డివిజన్ రంగశాయిపేటలో మూడు రోజుల పాటు నిర్వహిస్తూన్న రాష్ట్ర స్థాయి రైతు ఉత్పత్తిదారుల సంఘాల మేళాను ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య,రాష్ట్ర ఆయిల్ ఫెడ్ ఛైర్మెన్ జంగా రాఘవరెడ్డి,జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, కుడా ఛైర్మెన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి లతో కలిసి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్సీ సారయ్య మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రైతు పక్షపాతి అని,ఇచ్చిన మాటకు కట్టుబడి రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేసిన ఘనత సీఎం కు దక్కుతుందని అన్నారు.ఇందిరమ్మ రాజ్యంలో రైతులు,మహిళలు, కార్మికులకు సంక్షేమ ఫలాలు దక్కుతున్నవని అన్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నుండి వివిధ పథకాల ద్వారా ఆర్థికంగా బ్యాంకు లింకేజీలు, రైతులు తక్కువ పెట్టుబడితో వినూత్నమైన సాంకేతిక పరిజ్ఞానం వినియోగించి అధిక రాబడి పొందే విధంగా నిష్ణాతులైన శాస్త్రవేత్తలు సాంకేతిక పరిజ్ఞానం ఈ మేళాలో అందిస్తారని,దేశంలోని చిన్న సన్నకారు రైతుల భేరసారాల శక్తిని మార్కెట్ లింకేజీని పెంచి వారిలో సాధికారత కల్పించడమే లక్ష్యంగా రైతు ఉత్పత్తిదారుల సంస్థలు ఏర్పాటు చేసి ప్రోత్సహించడం జరుగుతుందన్నారు.నూతన సాంకేతిక పరిజ్ఞానం అందించి వివిధ వినూత్న వ్యవసాయ పద్ధతులను ప్రదర్శించడం ద్వారా తెలంగాణ రాష్ట్రంలోని ఎఫ్ పి ఓల వృద్ధి, అభివృద్ధిని ప్రోత్సహించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని,నిష్ణాతులైన శాస్త్రవేత్తలు సాంకేతిక పరిజ్ఞానం వ్యవసాయ పద్ధతులపై వివరిస్తారని తెలిపారు.

రాష్ట్ర ఆయిల్ ఫెడ్ ఛైర్మెన్ జంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి జిల్లా కలెక్టర్ ల సహకారంతో రాష్ట్ర స్థాయి మేళాను ఏర్పాటు చేయడం అభినందనీయమని,పండించిన పంటకు గిట్టుబాటు అందించే విధంగా వివిధ వ్యవసాయ సంఘాలను ఏర్పాటు చేసి రైతులకు న్యాయం చేసే విధంగా రైతును బలోపేతం చేయడానికి గిట్టుబాటు ధర లభించక నష్టపోతున్నారని,నకిలీ విత్తనాల వల్లగ మోసపోతున్నారని,ఇలా జరగకుండా రైతులను చైతన్యం చేయడానికి మేళాను ఏర్పాటు చేయడం జరిగిందని,ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో పది మందితో సుమారు రాష్ట్ర వ్యాప్తం గా 10 వేల గ్రూపులను ఏర్పాటు చేసి రైతులకు లాభం చేకూరే విధంగా కార్యక్రమాలు రూపొందించడం జరుగుతుందని,రైతులు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించి ఆర్థిక పురోభివృద్ధి సాధించాలని అన్నారు.వ్యవసాయ శాఖ అధికారులు వివిధ పంటలకు సంబంధించిన పరిజ్ఞానాన్ని రైతులకు అందించాలని రాష్ట్రంలో దేశంలో ఆయిల్ పామ్ పంట సాగు తక్కువ విస్తీర్ణంలో సాగు అవుతుందని ఆయిల్ సాగును ప్రోత్సహించడానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.375 కోట్లను కేటాయించిందని,ఈ పంట సాగు చేయడానికి నీటి వినియోగం ఎక్కువ అనే అపోహను రైతులు వీడనాడాలని అన్నారు. వరి పంటకు వాడే నీటిలో మూడవ వంతు నీటి ద్వారా ఆయిల్ ఫామ్ పంటను సాగు చేయవచ్చునని తెలిపారు.

–జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ

రైతులకు లాభసాటిగా మారడంలో ఎఫ్? పీ ఓ ల పాత్ర కీలకమని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా వరంగల్ జిల్లాలో మూడు రోజులపాటు నిర్వహిస్తున్న రైతు ఉత్పత్తిదారుల సంఘాల మేళను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ మేళాలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల నుండి సుమారు 40 ఉత్పత్తిదారుల సంఘాల యొక్క ఉత్పత్తులకు సంబంధించిన స్టాల్స్,అమ్మకం నిర్వహించడం జరుగుతున్నదని అన్నారు.చిన్న,సన్నకారు రైతులు వనరులను సమష్టిగా యాక్సెస్ చేసి వారి ఉత్పత్తులను, మార్కెట్ సంబంధాలను మెరుగుపరిచి ఆదాయం పెంచడమే ఈ పథకం యొక్క ప్రధాన లక్ష్యమని అన్నారు.జిల్లా యంత్రాంగం రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు అవసరమైన అనుమతులు, సహాయ సహకారాలు అందించడం జరుగుతుందన్నారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాలు ద్వారా కలిగే ప్రయోజనాలను రైతులకు తెలియజేసి,జిల్లాలో పెద్దఎత్తున రైతు ఉత్పత్తిదారుల సంఘాలు ఏర్పాటయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.రైతు ఉత్పత్తిదారుల సంఘాలు ఆర్థికాభివృద్ధికి చిన్న తరహా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటును ప్రోత్సహించాలని కలెక్టర్ తెలిపారు.ఫార్మర్ ప్రొడ్యుసర్ ఆర్గనైజేషన్ లను బలోపేతం చేయడానికి తోడ్పడుతుందని,రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు అధిక లాభాలు వచ్చే విధంగా రైతు ఉత్పత్తిదారుల సంఘాలు కృషి చేయాలన్నారు. దళారీ వ్యవస్థ ద్వారా రైతులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఎఫ్ పి ఓ వల్ల రైతులు సమష్టి బలం ఇన్పుట్స్ ఉత్పాదకములు పొందవచ్చని అన్నారు.సాంకేతిక శిక్షణ,రైతుల ఉత్పత్తులను సమష్టిగా మార్కెటింగ్,ప్రాసెసింగ్ ప్యాకేజింగ్ చేయడానికి సహాయపడుతుందని తెలిపారు. రైతులు (ఎఫ్ పి ఓ) రైతు ఉత్పత్తిదారుల సంస్థలపై పూర్తి అవగాహన కలిగి ఉండి వాటి ప్రయోజనాలు పొందాలని అన్నారు.మన రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి సుమారు 40 ఎఫ్ పి ఓ లు పాల్గొని తమ ఉత్పత్తులను విక్రయిస్తూన్నారని,దాదాపుగా 1000 మంది రైతులు ఈ మేళాను సందర్శించే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు.

కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ

జిల్లాలోని రైతులు ఉత్పత్తి చేసిన గృహ,వంటగది అవసరాలు, ఆరోగ్యకర అల్పాహారాలు,అందం, ఆరోగ్య సంరక్షణ తదితర సహజ సిద్ధమైన మేలైన ఉత్పత్తులను ఆసక్తి వున్న ప్రజలు కొనుగోలు చేయుటకు,రైతు యొక్క ఉత్పాదకతను పెంచటానికి,ఉత్పత్తులకు మార్కెట్ అనుసంధానాల ద్వారా అధిక రాబడి,ఆదాయమును పెంపొందించుటకు కొత్త ఎఫ్ పి ఓ లు ఏర్పడిన సంవత్సరం నుండి ఐదు సంవత్సరాల వరకు ఎఫ్ పి ఓల నిర్వహణ,ఉత్పత్తి ప్రాసెసింగ్,విలువ, మార్కెట్ లింకేజీలు,సాంకేతిక పరిజ్ఞానం వినియోగం మొదలైన అంశాలలో మద్దతు అందిస్తామని అన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన 50 వ్యవసాయ సంబంధిత పనిముట్లు,యంత్రాలు, ఉత్పత్తుల స్టాళ్లను అతిథులు సందర్శించి యంత్రాల పనితీరు,ఉపయోగాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఏ సి డిప్యూటీ ప్రాజెక్టు మేనేజర్ రామన్సింగ్ అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి పి జె టి ఏ యు డైరెక్టర్ జగన్మోహన్ రెడ్డి,అగ్రికల్చర్ జాయింట్ డైరెక్టర్ సుజాత, వ్యవసాయ అధికారి అనురాధ డి ఆర్ డి ఓ కౌసల్యాదేవి,రెడ్ పి సి ఓ రామ్ రెడ్డి,జిల్లా ఉద్యానవనాల ఆధికారి సంగీతలక్ష్మి,మార్కెటింగ్ అధికారి సురేఖ,స్థానిక కార్పోరేటర్ ఎదూరి అరుణ విక్టర్,33 జిల్లాల రైతు ఉత్పత్తిదారుల సంఘాలు,రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింలకు అండగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం

## మైనార్టీ సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

## సోదర భావాన్ని పెంపొందించేవి ఇఫ్తార్ విందులు

## దావత్ –ఏ –ఇఫ్తార్ విందులో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

నమస్తే హైదరాబాద్ : మానవతా విలువలతో మనిషి మహోన్నతుడిగా మారాలన్నదే ఉపవాసాల అసలు ఉద్దేశ్యం అని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. తమ జీవిత సౌదాల్ని సత్యం,న్యాయం,ధర్మం అనే పునాదుల మీద నిర్మింపజేసుకునేందుకు ఉపయోగపడే సాధనమే ఉపవాస వ్రతం అన్నారు. మంగళవారం హసన్ పర్తి మండల పరిధిలోని కేఎల్ఎన్ ఫంక్షన్ హాల్ నందు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన దావత్ –ఏ – ఇఫ్తార్ ఇఫ్తార్ విందులో ముఖ్య అతిథులుగా కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామి రెడ్డి,హనుమకొండ జిల్లా గ్రంథాలయ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్, అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి లతో కలిసి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ మైనార్టీ సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ సెక్యులర్ పార్టీ అన్నారు.గంగా జమున తెహజీబ్ మన సంస్కృతిలో ఒక భాగం అన్నారు. పండుగలు ఏమైనా అందరం కలిసికట్టుగా చేసుకుంటేనే బాగుంటుందన్నారు.30 రోజుల పాటు ఉపవాస దీక్షను చేస్తున్న ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.అందరు బాగుండాలి అందులో మనం ఉండాలి అనే నానుడిని అందరూ అలవర్చుకుంటే బాగుంటుందని ఎమ్మెల్యే నాగరాజు ఆకాంక్షించారు.అనంతరం సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లిం సోదరులకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విడిపించారు.ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు ఫింగిలి వెంకట్రామి రెడ్డి, టిపిపిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు,ఆత్మకూర్ ఏఎంసీ వైస్ చైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి,వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పినింటి అనిల్ రావు,హసన్ పర్తి మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి,కార్పొరేటర్లు వరుణగంటి అరుణ కుమారి,జక్కుల రజిత,జిల్లా మైనారిటీ నాయకులు మహమ్మద్ చోటే,సయ్యద్ ఇంతియాజ్,హసన్ పర్తి మండల మైనారిటీ సెల్ అధ్యక్షుడు మహమ్మద్ అన్వర్ ఖాన్,సయ్యద్ జలీల్,మొహమ్మద్ అఫ్జల్,సయ్యద్ సలీం,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర,జిల్లా,మండల,డివిజన్ గ్రామ నాయకులు,కార్యకర్తలు,వివిధ అనుబంధ సంఘాల నాయకులు,మహిళలు,యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.





